నమస్తే తెలంగాణ
Telangana Today
# నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 3 ఆగస్టు 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# కేసీఆర్ 'ఉద్యోగ గర్జన సభ' ఎప్పుడు, ఎక్కడ నిర్వహించారు?

**జూలై 29 తరువాయి**



గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

**102. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. జల దృశ్యం 1997 నుంచి తెలంగాణ ఐక్యవేదికకు కార్యాలయంగా ఉంది
2. టీఆర్ఎస్‌ని 2002లో స్థాపించారు. ఈ పార్టీ ఆవిర్భావం కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో జరిగింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ –** 2001 ఏప్రిల్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2001, ఏప్రిల్ 14 మెదక్ జిల్లాలోని సిద్దిపేటలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు పట్ల మొదటిసారి కేసీఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏదేమైనా ఇదే మంచి సమయం అని గ్రహించిన కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి, ఎమ్మెల్యే పదవికి, తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక ఎజెండాగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. ఈ పార్టీ ఆవిర్భావం కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో జరిగింది. ఈ జలదృశ్యం 1997 నుంచి తెలంగాణ ఐక్యవేదికకు కార్యాలయంగా ఉంది.

**103. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ఆలె నరేంద్ర తెలంగాణ సాధన సమితిని 2001, సెప్టెంబరు 19న ఇందిరాపార్కు దగ్గరలోని ముడుపు చంద్రయ్య హాల్లో స్థాపించారు
2. 2002, ఆగస్టు 11న తెలంగాణ సాధన సమితి టీఆర్ఎస్‌లో విలీనమైంది
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** ఒక ఓటు రెండు రాష్ట్రాలు అనే నినాదంతో ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ, ఎన్నికల అనంతరం ఎన్డీఏలో చేరి తెలంగాణ నినాదాన్ని పక్కకు పెట్టింది. అప్పుడు మెదక్ లోక్‌సభ సభ్యుడు ఆలె నరేంద్ర అలంపూర్ శాసనసభ సభ్యుడు రవీంద్ర నాథ్ రెడ్డి, మాజీ మంత్రి మేచినేని కిషన్‌రావు, డీకే సమర సింహారెడ్డి మొదలైన వారితో కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా తెలంగాణ సాధన సమితిని 2001, సెప్టెంబర్ 19న ఇందిరాపార్క్ దగ్గరలోని ముడుపు చంద్రయ్య హాల్‌లో స్థాపించారు. ఒకే లక్ష్యంతో రెండు పార్టీలు ఉండటం వల్ల అంతిమంగా తెలంగాణ పార్టీలు దెబ్బతింటాయని మేధావులు సూచించడంతో కేసీఆర్, ఆలె నరేంద్ర చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా 2002, ఆగస్టు 11న తెలంగాణ సాధన సమితి టీఆర్ఎస్‌లో విలీనమైంది. ఆలె నరేంద్ర, మేచినేని కిషన్ రావులకు టీఆర్ఎస్‌లో బాగా ప్రాధాన్య లభించింది. అప్పుడే కేసీఆర్‌తో విభేదించిన గాదె ఇన్నయ్య, నంది నిర్మలలు టీఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగారు.

**104. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం రాజోలిబండ మళ్లింపు పథకం ఎడమకాలువపై కేసీఆర్ మొదటి పాదయాత్ర చేశారు
2. నాగార్జునసాగర్ ఎడమ కాలువ సమస్యల పరిష్కారం కోసం కోదాడ నుంచి హాలియా వరకు కేసీఆర్ రెండో పాదయాత్ర చేశారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం రాజోలిబండ మళ్లింపు పథకం ఎడమకాలువపై కేసీఆర్ మొదటి పాదయాత్ర చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ సమస్యల పరిష్కారం కోసం కోదాడ నుంచి హాలియా వరకు కేసీఆర్ రెండో పాదయాత్ర చేశారు

**105. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2008, మార్చి 4న టీఆర్ఎస్‌కు చెందిన 16 మంది శాసనసభ సభ్యులు, 3 శాసనమండలి సభ్యులు రాజీనామా చేశారు
2. 2008, మార్చిలో 16 ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసిన టీఆర్ఎస్ పార్టీ కేవలం 8 స్థానాల్లోనే గెలిచింది
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : ఎ**

**వివరణ –** 2008, మార్చి 4న టీఆర్ఎస్‌కు చెందిన 16 మంది శాసనసభ సభ్యులు, 3 శాసన మండలి సభ్యులు రాజీనామా చేశారు. 2004లో టీఆర్ఎస్ నుంచి గెలిచిన 26 మంది ఎమ్మెల్యేల్లో 10 మందిని వైఎస్ఆర్ తనవైపు తిప్పుకొన్నారు. 2008, మే 29న షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగాయి. జూన్ 1న ఫలితాలు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం సాధించలేదు. నాలుగు ఎంపీ స్థానాల్లో పోటీ చేసిన టీఆర్ఎస్ 2 స్థానాల్లో మాత్రమే గెలిచింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి కాంగ్రెస్, ఒకటి టీడీపీ గెలిచింది. 16 ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసిన టీఆర్ఎస్ పార్టీ కేవలం 7 స్థానాల్లోనే గెలిచింది.

**106. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా 2005లో తల్లి తెలంగాణ పార్టీని సినీనటి విజయశాంతి ప్రారంభించింది.
2. తల్లి తెలంగాణ పార్టీని 2010 జనవరి 16న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో విలీనం చేశారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : ఎ**

**వివరణ –** టీఆర్ఎస్‌లో విలీనమైన తల్లి తెలంగాణ పార్టీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా 2005లో తల్లి తెలంగాణ పార్టీని సినీనటి విజయశాంతి ప్రారంభించింది. తల్లి తెలంగాణ పార్టీని 2009, జనవరి 16న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో విలీనం చేశారు. ఈ విలీనం తర్వాత కేసీఆర్ పోటీ చేయాలనుకున్న మెదక్ ఎంపీ స్థానాన్ని విజయశాంతికి ఇచ్చి కేసీఆర్ మహబూబ్‌నగర్ స్థానం నుంచి పోటీ చేశారు

**107. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ పార్టీ లక్ష్యాలు కింది వాక్యాలను పరిశీలించండి**
1. కాంగ్రెస్ – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం
2. టీడీపీ – ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరిస్తాం
3. బీజేపీ – కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే 90 రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తాం
4. ప్రజారాజ్యం – సామాజిక తెలంగాణ
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 4 సరైనది
సి) 3 సరైనది డి) 1, 2, 4 సరైనవి
**జవాబు : డి**

**వివరణ –** 2009 ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ కాంగ్రెస్ – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం టీడీపీ – ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరిస్తాం
టీఆర్ఎస్ – తెలంగాణ రాష్ట్రమే ధ్యేయం
సీపీఐ – ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సహకరిస్తాం
**సీపీఎం –** సమైక్యాంధ్రకు మద్దతిస్తాం బీజేపీ – కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తాం
**ప్రజారాజ్యం – సామాజిక తెలంగాణ**

**108. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2009 ఎన్నికల్లో చిరంజీవి తిరుపతి నియోజకవర్గం నుంచి ఓడిపోగా, పాలకొల్లు నుంచి ఎమ్మెల్యేగా గెలిచాడు
2. ప్రజారాజ్యం పార్టీలో దేవేందర్‌గౌడ్ నవ తెలంగాణ పార్టీని విలీనం చేశాడు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : బి**

**వివరణ –** 2009 ఎన్నికల్లో ఆసక్తికరమైన పరిణామం కొత్త రాజకీయ పార్టీ ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం. ఈ పార్టీని ప్రముఖ సినీనటుడు చిరంజీవి 2008 ఆగస్టు 26న తిరుపతిలో స్థాపించారు. 2009 ఎన్నికల్లో చిరంజీవి పాలకొల్లు నియోజకవర్గం నుంచి ఓడిపోగా, తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఈ పార్టీ నినాదం 'ప్రేమే లక్ష్యం – సేవే మార్గం'. ప్రజారాజ్యం పార్టీలో దేవేందర్‌గౌడ్ నవతెలంగాణ పార్టీని విలీనం చేశాడు. నవతెలంగాణ పార్టీ విలీనం తర్వాత ప్రజారాజ్యం పార్టీ సామాజిక తెలంగాణ అనే నినాదం ఇచ్చింది.

**109. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 14 (ఎఫ్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేటలో 2009 అక్టోబర్ 21న కేసీఆర్ ఉద్యోగ గర్జన సభ నిర్వహించారు
2. కేసీఆర్ 2009 నవంబర్ 29న సిద్దిపేట పక్కనే ఉన్న రంగధాంపల్లిలో నిరాహార దీక్షకు సిద్ధపడ్డాడు. ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** 14(ఎఫ్)పై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఆందోళనలు మొదలయ్యాయి. ఈ తీర్పు వల్ల తెలంగాణ ఉద్యోగులు, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆందోళనకు దిగింది. 14(ఎఫ్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేటలో 2009 అక్టోబర్ 21న కేసీఆర్ ఉద్యోగ గర్జన సభ నిర్వహించారు. ఈ సభకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, టీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. 14(ఎఫ్)ను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని, లేకపోతే కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో జరుగుతుంది అన్నారు. అవసరమైతే 14(ఎఫ్) రద్దు కోసం 'ఆమరణ నిరాహార దీక్ష'కు కూడా సిద్ధమని కేసీఆర్ ప్రకటించారు. కేసీఆర్ చేసిన ప్రకటనను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడంతో కేసీఆర్ 2009 నవంబర్ 29న సిద్దిపేట పక్కనే ఉన్న 'రంగధాంపల్లి' లో నిరాహార దీక్షకు సిద్ధపడ్డాడు. ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లింది.

**110. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2009, డిసెంబర్ 7న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 8 రాజకీయ పార్టీలు హాజరయ్యాయి
2. 2009, డిసెంబర్ 9న సోనియా గాంధీ, నాటి ప్రధాని, ఇతర నేతలతో అనేక పర్యాయాలు చర్చించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే పరిష్కారమార్గం అని భావించి ప్రకటనను చిదంబరం చేత చేయించారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** కేంద్రం జోక్యం చేసుకొని నాటి సీఎం రోశయ్యను చర్చలు చేపట్టాలని ఆదేశించగా రోశయ్య 2009, డిసెంబర్ 7న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 8 రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. ఒక సీపీఎం తప్ప అన్ని పార్టీలు తెలంగాణ ఏర్పాటుకు అనుకూలం అని ప్రకటించారు. 2009 డిసెంబర్ 9న సోనియా గాంధీ, నాటి ప్రధాని ఇతర నేతలతో అనేక పర్యాయాలు చర్చించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే పరిష్కారమార్గం అని భావించి చిదంబరం చేత ప్రకటనను చేయించారు. ఆయన ప్రకటన అనంతరం కేసీఆర్‌కు జయశంకర్ సార్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### బ్యాంకుల్లో 896 స్పెషలిస్ట్ ఆఫీసర్లు..

**దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఐబీపీఎస్ ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 896
- **పోస్టులు:** ఐటీ ఆఫీసర్, అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్, లా ఆఫీసర్, హెచ్ఆర్/పర్సనల్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్, రాజభాష అధికారి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 21
- **వెబ్‌సైట్:** https://www.ibps.in

### నేషనల్ హైవేస్ అథారిటీలో...

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** సీనియర్ బ్రిడ్జ్/స్ట్రక్చరల్ ఇంజినీర్, టన్నల్ ఇంజినీర్, జియాలజిస్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 30
- **వెబ్‌సైట్:** www.nhai.gov.in

### ఎయిర్‌ఫోర్స్‌లో...

**ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 182
- **పోస్టులు:** ఎల్‌డీసీ, హిందీ టైపిస్ట్, సివిలియన్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ (గ్రూప్ సీ సివిలియన్)
- **అర్హతలు, ఎంపిక తదితరాలు** వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **వెబ్‌సైట్:** https://indianairforce.nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ: జనరల్ స్టడీస్ డీఎస్సీ: ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

**జూలై 31 తరువాయి..**

# పీఠికను సవరించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

**41. పాకిస్థాన్‌కు బెరుబరి యూనియన్ భారత దేశం దేని ప్రకారం వదులుకోవచ్చు?**
1. 4వ రాజ్యాంగ సవరణ
2. 24వ రాజ్యాంగ సవరణ
3. 9వ రాజ్యాంగ సవరణ
4. 19వ రాజ్యాంగ సవరణ

**42. బెరుబరి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని పీఠికను కింది విధంగా పేర్కొంది?**
1. రాజ్యాంగంలో భాగం
2. రాజ్యాగంలో భాగం కాదు
3. రాజ్యాంగంలో అతిముఖ్య భాగం
4. దేనికి పనికి రానిది (ముఖ్యం కానిది)

**43. పీఠికను సవరించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?**
1. గోపాలన్
2. ఎ.డి.ఎం. జబల్‌పూర్ కేసు
3. సజ్జన్ సింగ్ కేసు
4. కేశవానంద భారతి కేసు

**44. రాజ్యాంగం ప్రకారం సర్వసత్తాక ప్రజాస్వామ్య సార్వభౌమాధికారం ఎవరికుంటుంది?**
1. రాష్ట్రపతి
2. రాష్ట్ర శాసనసభ్యులు
3. ప్రజలు
4. పార్లమెంటు మెంబర్లు

**45. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం కోరుకొనేది?**
1. రాష్ట్రపతి తరహా పాలన
2. గవర్నర్ ఎన్నుకోవడం
3. పార్లమెంటరీ తరహా పాలన
4. పార్లమెంట్ మెంబర్లు

**46. L.I.C of India Vs Consumer Education and research Case పీఠికను గురించి సుప్రీంకోర్టు ఏమని పేర్కొంది?**
1. రాజ్యాంగంతో సబంధం లేనిది
2. రాజ్యాంగంపై ఆధారపడేది
3. రాజ్యాంగంలో భాగం
4. రాజ్యాంగానికి అలంకరణ

**47. Ecel Wear vs Union Of India కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని సోషలిజం ప్రాముఖ్యతను కింది విధంగా తెలిపింది?**
1. ప్రయివేటుపరం చేయడం
2. జాతీయీకరణ & ఇండస్ట్రీలను ప్రభుత్వపరం చేయడం
3. వ్యక్తులపరం చేయడం
4. ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

**48. జీవన సౌకర్యం, మెరుగైన ప్రమాణాలు అందరికి కలుగజేయాలని సుప్రీంకోర్టు కింది కేసుల్లో తెలిపింది?**
1. డి.ఎస్.నకర 2. గోలక్‌నాథ్
3. ఉన్నికృష్ణ 4. మోహినీ జైన్

**49. లౌకిక రాజ్యం (సెక్యులరిజం) గొప్పతనం కింది దేనిలో ఇమిడి ఉంది?**
1. న్యాయం 2. సమానత్వం
3. సౌభ్రాతృత్వం 4. స్వేచ్ఛ

**50. 'సెక్యులరిజం' అనే పదం రాజ్యాంగంలో పొందుపరచక ముందు రాజ్యాంగంలోని కింది అధికరణలు సెక్యులరిజం గురించి తెలిపేవి?**
1. అధికరణ 14 నుంచి 18
2. అధికరణ 19 నుంచి 22
3. అధికరణ 23 నుంచి 24
4. అధికరణ 25 నుంచి 28

**51. సెక్యులరిజం మౌలిక అంశంగా తెలిపిన కేసు?**
1. కేశవానంద భారతి కేసు
2. బొమ్మై కేసు
3. సునీల్ బత్ర కేసు
4. బెరుబరి కేసు

**52. రాజ్యాంగంలోని పీఠిక సూచించేది?**
1. రాజ్యాంగం దేని ఆధారంగా చేయబడింది
2. రాజ్యాంగానికి అనుబంధం
3. రాజ్యాంగానికి సంబంధం లేనిది
4. పీఠికను అతిక్రమించడానికి లేదు

**53. పీఠికలో స్వేచ్ఛ సమానత్వంతో పాటు ముఖ్యమైన మూడో అంశం?**
1. సాంఘిక 2. సోదరతత్వం
3. ప్రజాస్వామ్యం 4. సంక్షేమం

**54. 1976లో 42వ సవరణ ద్వారా చేర్చిన పదం?**
1. మతాతీతం 2. ప్రజాస్వామ్యం
3. గణతంత్రం 4. స్వేచ్ఛ

**55. రాజ్యాంగంలోని పీఠిక ద్వారా భారతదేశం ఏ ఇతర దేశానికి బానిస కాదని సూచించే పదం?**
1. స్వేచ్ఛ 2. ప్రజాస్వామ్యం
3. సమ సమాజం
4. సార్వభౌమ దేశం

**56. సమ సమాజం ఏ న్యాయాన్ని సూచిస్తుంది?**



1. సర్వాధికారం 2. మతాతీతం
3. నియంతృత్వం
4. సమానంగా పంచడం

**57. పీఠికలోని 'స్వేచ్ఛ' సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే భావాలను ఏ విప్లవం నుంచి గ్రహించారు?**
1. రష్యా 2. ఫ్రెంచి
3. అమెరికా 4. జర్మనీ

**58. సమాజవాదం & లౌకికవాదం అనే రెండు పదాలను భారత రాజ్యాంగంలో ఏ సవరణ ద్వారా చేర్చారు?**
1. 44 2. 40
3. 38 4. 42

**59. మన రాజ్యాంగపు ముందు మాటలో ఏ విధంగా రాయబడింది?**
1. ఇండియా ప్రజలైన మేము అంగీకరించి ఏర్పరచి ఈ రాజ్యాంగాన్ని ఇండియాకు ఇస్తున్నాం
2. మేము రాజ్యాంగాన్ని అసెంబ్లీ సభ్యులం ఆమోదించి, ఏర్పరచి ఈ రాజ్యాంగాన్ని మాకు మేము ఇస్తున్నాం
3. మేము, భారత ప్రజలు, ఈ రాజ్యాంగాన్ని ఏర్పరచి ఆమోదించి మాకు మేము ఇస్తున్నాం
4. మేము, భారత జనులం, మా రాజ్యాంగ అసెంబ్లీలో ఆమోదించి ఏర్పరచి ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇస్తున్నాం

**60. స్వాతంత్ర్యం, సమానత్వం & సౌభ్రాతృత్వాన్ని మన రాజ్యాంగం ముందుమాటలో తీసుకున్నం. దానికి ప్రేరణ ఇచ్చింది ఏది?**
1. ఫ్రెంచి విప్లవం
2. రష్యా విప్లవం
3. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన
4. యూఎన్‌వో చార్టరు

**61. భారత రాజ్యాంగం ఏ భాగంలో 'చింతన, భావ ప్రకటన, విశ్వాసం, నమ్మకం, ప్రార్థనా స్వేచ్ఛ' అనే పదాలు ఎక్కడ ఉటంకించారు?**
1. ప్రాథమిక హక్కులు
2. ఆదేశిక సూత్రాలు
3. పీఠిక
4. కేంద్ర న్యాయస్థానం

**62. 'భారతదేశం లౌకిక రాష్ట్రం' కారణం?**
1. అశాంతికి దోహదమయ్యే, బాహాటంగా జరిపే ప్రార్థనలకు వీలయ్యే పరిస్థితులు
2. విశ్రాంతి వసతులు, ప్రార్థనా స్థలాలు, పబ్లిక్ బావులు ప్రజలందరికీ అందుబాటులో ఉండే పరిస్థితులు
3. రాష్ట్రం ఏ ఒక్క మతానికి చేయూతనీయకపోవడం
4. సర్వమతాలు ప్రభుత్వం నుంచి ధన సహాయాన్ని ఆశించకపోవడం

**63. వాక్ స్వాతంత్ర్యం సంఘ సంక్షేమం సమన్వయపరిచే భాగం?**
1. రాజ్యాంగపు 4వ భాగం
2. రాజ్యాంగపు 8వ భాగం
3. రాజ్యాంగపు అవతారిక
4. రాజ్యాంగ షెడ్యూల్

**64. పీఠికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావనలు ఎక్కడి నుంచి గ్రహించారు?**
1. రష్యన్ విప్లవం
2. ఐరిష్ రాజ్యాంగం
3. ఫ్రెంచి విప్లవం
4. అమెరికన్ రాజ్యాంగం

**65. భారత రాజ్యాంగ పీఠికలోని పదాల సరైన వరుస క్రమం ఏది?**
ఎ. సామ్యవాదం
బి. సార్వభౌమాధికారం
సి. సౌభ్రాతృత్వం
డి. సామాజిక న్యాయం
1. ఎ, బి, సి, డి 2. డి, సి, బి, ఎ
3. బి, ఎ, డి, సి 4. బి, ఎ, సి, డి

**66. భారత రాజ్యాంగ పీఠికలోని ఏ భావనలో లౌకికతత్వం ఇమిడి ఉంది?**
1. న్యాయం
2. స్వేచ్ఛ
3. మత స్వాతంత్ర్యం
4. సౌభ్రాతృత్వం

**67. పీఠికలోని ప్రజాసామ్య భావనను పటిష్టం చేయడానికి రూపొందించిన రాజ్యాంగ సవరణ?**
1. 42 2. 44
3. 73 4. 88

**68. భారత రాజ్యాంగ పీఠికకు ఆధారమేది?**
1. నెహ్రూ ప్రకటించిన లక్ష్యాల తీర్మానం
2. రష్యన్ రాజ్యాంగం
3. ఫ్రెంచి రాజ్యాంగం
4. పైవన్నీ

**69. కింది వాటిలో పీఠిక స్వభావాన్ని తెలియజేసేది?**
1. పీఠిక రాజ్యాంగ నిబంధనలను అధిగమించరాదు
2. పీఠిక రాజ్యాంగ నిబంధనల్లోని సందిగ్ధతను తొలగించడానికి ఉపయోగపడుతుంది
3. పీఠిక న్యాయ సమ్మతమైంది
4. పీఠిక ప్రభుత్వాధికారంపై పరిమితి విధించలేదు

**70. భారత్ కామన్‌వెల్త్ సభ్యత్వం పొందడం వల్ల భారత సార్వభౌమాధికారం?**
1. క్షీణించింది
2. ఏ మార్పు చెందలేదు
3. కామన్‌వెల్త్ ఒప్పందాలను అంగీకరిస్తే ప్రమాదంలో పడవచ్చు
4. 2, 3 సరైనవి

**71. కింది వాటిలో ఏ పదం 42వ సవరణ ద్వారా పీఠికలో చేర్చలేదు?**
1. సామ్యవాదం 2. లౌకికవాదం
3. సమగ్రత 4. సౌభ్రాతృత్వం

**72. భారత రాష్ట్రపతి ఎన్నుకుంటారు. కాబట్టి భారత్ ఒక?**
1. సర్వసత్తాక రాజ్యం
2. సామ్యవాద రాజ్యం
3. గణతంత్ర రాజ్యం
4. లౌకిక రాజ్యం

**73. ప్రాచీన భారత ఆధ్యాత్మిక వాదంలోని 'సర్వధర్మ సంభవం' అనే అంశం పీఠికలోని ఏ భావనను తెలియజేస్తుంది?**
1. సమానవత్వం
2. సౌభ్రాతృత్వం
3. లౌకిక వాదం
4. స్వేచ్ఛా వాదం

**74. ఏ నిబంధనలో పీఠికలోని సామాజిక న్యాయ భావన పొందుపరిచారు?**
1. 17, 18 2. 19, 20
3. 25, 28 4. 23, 29

**75. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది ఎవరు?**
1. భారత ప్రజలు
2. పార్లమెంటు ఉభయ సభలు
3. రాజ్యాంగ పరిషత్
4. కేబినెట్

**76. కింది వాటిలో సరైన జత ఏది?**
1. పీఠిక భారత రాజ్యాంగం జాతక చక్రం వంటిది– కె. ఎం.మున్షి
2. పీఠిక భారత రాజ్యాంగానికి తాళం చెవి వంటిది– ఎర్నెస్ట్ బార్కర్
3. పీఠిక భారత రాజ్యాంగానికి ఆత్మ, నగ వంటిది – ఠాకూర్ భార్గవ్
4. పైవన్నీ

**77. 'సామ్యవాద తరహా సమాజం' అనే పదం భారతీయ జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు ప్రతిపాదించింది?**
1. 1951 2. 1955
3. 1956 4. 1961

**78. భారత రాజ్యాంగం లౌకిక రాజ్యం. లౌకిక రాజ్యం అంటే?**
1. సర్వమత సమానత్వం
2. ఆరాధనా స్వేచ్ఛ
3. విద్యా సంస్థలన్నింటికీ మత ప్రచార స్వేచ్ఛ ఉంది
4. ఉద్యోగావకాశాలు అన్ని మతాలకు సమానంగా ఉంటాయి
1. 1, 2 2. 1, 2, 3, 4
3. 2, 3, 4 4. 1, 2, 4

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 41.3 | 42.2 | 43.4 | 44.3 |
| 45.1 | 46.3 | 47.2 | 48.1 |
| 49.4 | 50.4 | 51.1,2 | 52.1 |
| 53.2 | 54.1 | 55.4 | 56.4 |
| 57.1 | 58.1 | 59.4 | 60.1 |
| 61.3 | 62.3 | 63.3 | 64.3 |
| 65.3 | 66.2 | 67.3 | 68.4 |
| 69.3 | 70.2 | 71.4 | 72.3 |
| 73.3 | 74.1 | 75.1 | 76.4 |
| 77.2 | 78.4 | | |

విన్నర్స్ పబ్లికేషన్స్